# ఆదర్శమా? ఆస్తిపాస్తులా?

• పోలవరపు శ్రీహరిరావు •

★

రామయ్య: ఏమేవ్ ... ఓ యింటావిడా... ఎక్కడేడిశావే? ఒసేవ్...గంటన్నర నుంచీ గొంతు చించుకుంటూంటే వినపడ్డం లేదా ఏమిటి? లేక పెత్తనాలు వెలగించబోయిందా?? ఏమేవ్!?

లచ్చమ్మ: (చేత తెడ్డుతో చరచర ప్రవేశం) ఏమ్మొంచుకుపోయిందండీ? ఒకవైపున పలుకుతూండగానే అలా గావుకేకలు పెడతారేమిటండీ?

రామయ్య: ఓసి నీ దుంపతెగా; ఎన్ని కేకలు పెట్టినా పలక్కపైగా నావి గావుకేకలంటున్నావ్? పిలవగానే రానక్కర్లేదూ? అయినా యీమధ్య దెబ్బలు లేక వళ్ళు నీరుపట్టిందనుకుంటానులే; ఏం?

లచ్చమ్మ: —దేమిటండీ మీరు మరీ వున్నకొద్దీ కోపిష్టులయిపోతున్నారు? పొయిమీద పప్పు పులుసు కలుపుతూండగా వదిలి ఎలా రానండీ? (దిక్కుమొఖంతో) పోన్లెండి! పాతికేళ్ళనుంచీ చీటికీ మాటికీ నా ఎముకలు విరిగేట్లు కొట్టింది చాలకపోతే; యింకా కొట్టండి. నాఖర్మాన నేను ఆ తలచెడిన కదినగారే దిక్కనుకుని ఆమె పంచకు పోతాను.

రామయ్య: ఓసి నీ శ్రాద్ధం పెట్టా; ఇప్పుడు నిన్నేమన్నానని ఏడుపులు సాగించావే? అయినా యీమధ్య పుట్టింటికి పోతానని బెదిరిస్తున్నావేమిటి? కాపరం చెయ్యదల్చుకోలేదా ఏమిటి?

లచ్చమ్మ: అవును మరి; ఎన్ని పెడరాలు తీయడానికైనా మీరు సమర్థులయినప్పుడు నన్ను పిచ్చిదాన్నిచేసి ఎన్నయినా అంటారు. అనండి, అనండి...అదుగో పప్పు మాడిపోతూంది. అసలు నన్నెందుకు పిల్చారో చెప్పారు కాదు.

రామయ్య: మళ్ళా ఆలోచన అంటే పడి చస్తావ్! ముందా పప్పు దింపిరా ఫో.

లచ్చమ్మ: మీరు చెవులు కొరకడానికి పిల్చి నామీద పెడతారేం! (నవ్వుతూ నిష్క్రమణ)

రామయ్య: అహాహా! ఒఠ్ఠి పిచ్చిబాగుల్ది. ఎన్ని తిట్టినా, కొట్టినా ఎగురుమాట్లాడదుగదా. ఇటువంటి మహాయిల్లాలు దొరికిన నేను చాలా అదృష్టవంతుణ్ణనుకుంటాను. ఏదీ, ఇంకా రాదేం? ఏమేవ్...తొందరగా తగలడవేం?

లచ్చమ్మ: (బొడ్డులోని కొంగు తీసి దులపుకుంటూ ప్రవేశం) అబ్బబ్బ చేతిలో పని తుది ముట్టకముందే ఊపిరాడనివ్వకుండా పిలుస్తారు గందా!...ఊఁ, యికర్థేమిటో చెప్పండి.

రామయ్య: అహాహాహా! ఇలా మంచంమీద కూర్చోవే కాస్త స్థిమితంగా.

లచ్చమ్మ: (మూలనున్న చాప ఎదురుగా వేసుకూర్చుని) ఊహూఁ! పెళ్ళికి కొచ్చిన పిల్లనూ, పిల్లాణ్ణీ యింట్లో పెట్టుకొని యిహ పగలు కూడా సరసాలాడుకోవాలంటారు. సిగ్గులేకపోతే సరి—అరవైఏళ్ళొచ్చినా చిలిపితనమేగదా!

రామయ్య: నూకలుంటే యింకా నలభైఏళ్లు బ్రదుకుతాను. అప్పుడే ముసిలాణ్ణయిపోయానా ఏమిటి?

లచ్చమ్మ: కాదు కాదు. మీరింకా పన్నెండేళ్ళ బాలకుమారులు లెండి...నాకవతల వంటపని బోలెడుంది. ఆ రహస్యమేమిటో త్వరగా చెబితే నే వెళతాను.

రామయ్య: రోజూ చెట్టంత పిల్లకు పెళ్ళి చెయ్యలేదని గోలే గదా. ఎల్లాగో సతమతమయి వెంకన్నగారి సంబంధ కుదిర్చాపా? మరి; అమ్మాయితో చెప్పి దాని యిష్టమేమిటో కనుక్కుంటానన్నావు; ఏమన్నది అమ్మాయి?

లచ్చమ్మ: 'ఇంత చదువూ చెప్పించి; యిప్పుడా మూడో పెళ్ళి వెంకన్న కంటగట్టి నా బ్రదుకు బండలు చేస్తారా?' అని ఒకటే ఏడుస్తూంది.

రామయ్య: ఏడుస్తుంది. ఎందుకేడవదు? నీవలు సిస్తేనే యిలా ఎదురు తిరుగుతూంది. ఆడపిల్లకు చదువెందుకే అని నే మొత్తుకుంటే విన్నావూ?




లోధ్ర చాలఏండ్లగా భారతదేశ స్త్రీలకు విశ్వాసంతో సేవచేసి, నమ్మదగిన గర్భాశయరోగ నివారిణిగా పేరుపొందింది.

లోధ్రను ఒకసారి సేవించిన ఉజ్వలారోగ్యమూ. అపరిమితశక్తితప్పక లభించగలవు.

EASTERNS 378

కేసరికుటీరం, లిమిటెడ్.,
మద్రాసు, 14.

ఒరిస్సా, నైజాము డొమినియన్లు, ఆంధ్రజిల్లాలు,
తమిళనాడులకు ఏజెంట్లు :—
సీతారామా జనరల్ స్టోర్సు.
బరంపురం-సికంద్రాబాదు-బెజవాడ-మధుర.

ఇప్పుడిది అది మన మాట వినకపోతే ఏం చేస్తావ్? ...లోని, పిల్ల పెళ్ళి సంగతి మన యిష్టాయిష్టాల మీద జరగాలిగాని మధ్య దాన్ని అడగడమేమిటి చెప్పూ?...ఇదంతా నువ్వు నేర్పిందే కే, ముసిలి ముండా నువు నేర్పిందే.

లచ్చమ్మ: అయ్యొయ్యొ. నా ఖర్మ కాలిపోను; నే నేం జేసానండి? తెలివచ్చిన పిల్లగదా దాన్ని కూడా అడిగితే బాగుంటుందని అడిగానుగాని; నాకుమాత్రం దాని పెళ్ళి మీ యిష్టప్రకారం జరగడం యిష్టం లేదుటండీ? గాని అభిప్రాయం అలా వుందని చెప్పానుగాని;- వెంకన్న గారికిచ్చి పెళ్ళి చెయ్యొద్దన్నానుటండీ?

రామయ్య: కుర్రపిల్ల; దానికేం తెలుసు? చదువుకున్నోళ్ళకేవో పిచ్చి పిచ్చి వూహాలుంటాయ్ గాని, ఆస్తి పాస్తులూ, పరువు మర్యాదలూ; నాలు క్కాలాలపాటు కాలుమీద కాలువేసుకుని బ్రదికే సంబంధం ఏరుకోవడం వాళ్ళకేం తెలుసు? కనక; ఏమైనాసరే వెంకన్న సంబంధం ఖాయమే నని అమ్మాయికి చెప్పూ. వినక పిచ్చి పిచ్చి చేష్టలు చేసిందా— బడితపూజవుతుందని చెప్పూ.

లచ్చమ్మ: ఏమో; అది మహా మారాం చేసి ఏడుస్తూంది. నాకేమీ పాలుపోవడం లేదు.

రామయ్య: నీకు చేతగాక పోతే యిట్లా పిలువ్; నేను రెండునిముషాల్లో అటోయిటో తేల్చేస్తాను.

లచ్చమ్మ. అయ్యొయ్యొ; అసలే అది ఏడుస్తూంటే యింకా మీరు కోప్పడితే దానిగుండె లవిసి పోవుటండీ?

రామయ్య: సరి పెళ్ళిజేయక నెత్తి నెక్కించుకుందామా దాన్ని?

లచ్చమ్మ: అబ్బాయీ, అమ్మాయీ చాలా చాలా మాట్లాడుకుంటూంటారు. వాడిచేత అమ్మాయికి నచ్చజెప్పించమంటారా?

రామయ్య: ఊఁ, ఆ పని మంచిది. నిజంగా నువ్వు కార్యేషు దాసీ! కరణేషు మంత్రీ..." అన్నట్లు సరిగ్గా కులధర్మపత్నివే లచ్చీ! (చేతితో తాకబోవును)

లచ్చమ్మ: (జరిగి) అబ్బ, వుండండీ!... ఒరేయ్, రామం; రామం; యిలారా ఒకసారి.

రామం: (ప్రవేశించి బల్లమీద కూర్చుని) దేనికండీ పిలిచారు?

లచ్చమ్మ: చెల్లెలికి సావుకారు వెంకన్న సంబంధం కుదిర్చాము. అదేమో మూడోపెళ్ళని

ఏడుస్తూంది. నువ్వొక్క సాయం చేయాలిరా అబ్బాయ్. ఎలాగయినా దాన్ని ఒప్పించాలి నువ్వు!

రామయ్య: ఒరేయ్; నా సంగతి నీకు తెలుసుగా! ఆరు నూరయినా, నూరు ఆరయినా నా మాట తఫావతు కావడానికి వీల్లేదు. లీలమ్మ సవ్యంగా ఒప్పుకుంటుందా ఒప్పుకోమను. లేకపోయినా బలవంతాన్నయినా వెంకన్నగారికే ముడివేస్తానని చెప్పు. హఠం వేసిందా, తర్వాత దాని మొఖంకూడా చూడనని చెప్పు. ఊఁ, తెలిసిందా?

రామం: మీరంత తొందరపడితే ఎలాగండి నాన్నగారూ? చదువుకున్న విజ్ఞానవంతురాలయిన పెళ్లికూతురుకు యిష్టం లేకుండా పెళ్ళి చేసేసి, ఆమె జీవితాన్ని దుఃఖభాజనం చెయ్యడం మీకు మాత్రం శ్రేయస్కరమెలాగవుతుందో ఆలోచించండి నాన్నగారు?

రామయ్య: గుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించిందట! నువ్వురా నాకు శ్రీరంగనీతులు చెప్పేది? ఇకనేం; నువ్వుకూడా దానికి మద్దత్తయ్యావన్న మాట. ఇదుగో, యిప్పుడే చెబుతున్నా; తర్వాత నీ యిష్టం, లీల పెళ్ళి వెంకన్నతో జరగాలి కిందే; ఇందుకు ఏమాత్రం ఎదురుచెప్పినా మీరు నా యింట్లో వుండక్కర్లేదు; తెలిసిందా?

రామం: అయ్యో! ఇపుడు నేనేమన్నానని మీకింతగా కోప్పడుతున్నారండి? లీలకు వ్యతిరేకంగా ఆ ముసలాడికిచ్చి పెళ్ళిచేసినందువల్ల, ఆమె ఏడుస్తూంటే అరుకాలాలూ మనం అది చూచి ఎలా సహించగలం చెప్పండి; అందువల్ల మనకు లాభమేమిటి చెప్పండి?

రామయ్య: అయితే; ఏ లాభాలూ ఆలోచించకుండానే నేనీ పెళ్ళి నిశ్చయించాననుకున్నావ్రా? నేనేది చేసినా ఒక్కగా నొక్క కొడుకువైన నీ మేలుకోసమేగదట్రా!? మనక్కా పట్టుమని పదెకరాలకంటే ఎక్కువ లేవు. నువ్వెంత చదివినా మంచి ఉద్యోగం రాకపోవచ్చు. ఆ వెంకన్న కింతవరకూ ఏ వారసులూ లేరు. ఇక లీల నతని కిచ్చి పెళ్లి చేసామంటే అతని వందెకరాలకూ, లక్షన్నరరూపాయాలకూ మనమే అధికారుల మవుతాం. మెల్లగా మంచిగా పదెకరాలు మనం కలుపుకున్నా వెంకన్న ఏమీ అనడు, కట్నం, పెట్టుపోతలు లేకుండా వట్టి పిల్లనిచ్చి పెళ్ళిచేసినంతమాత్రాన మన మూడు తరాలవారూ తరించవచ్చును. ఇదంతా నీ మంచికే గదట్రా! ఇదుగో; అమ్మాయి ఏడవటం నాకూ యిష్టంలేదు గాని; నువ్వు ఎలాగయినా దాన్ని బుజ్జగించు.

రామం: (హుషార్‌గా) ఆ; దానికి తెలియక గాని; మూడో పెళ్లి చేసుకున్నవారంతా కష్టపడతారటండీ, మీ కెందుకు మీరు లగ్నం నిశ్చయించుకొరండి; నే లీలకు నచ్చచెపుతానుగా!

రామయ్య: (కర్రచ్చుకు లేచి వెళ్తూ) సరే నే శాస్త్రులుగారిదగ్గర కెళ్లి వస్తా. (నిష్క్రమించి)

లచ్చమ్మ: నే పోయి కాడి కెళ్తున్నా. లీలను పంపుతాలే మాట్లాడు. (నిష్క్రమణ)

రామం: ఇకనేం; మన రొట్టె విరిగి నేతిలో పడిందన్నమాట. ఇక వెంకన్నగారి కారూ, గుర్రాలూ, మన యిష్టప్రకారం వాడుకోవచ్చు. దర్జాగా మేడమీద సోఫాలో పడుకుని రేడియో పెట్టుకోవచ్చు. మన మిక సిల్కులు తప్ప మరే గుడ్డా ముట్టుకోం. అదృష్టమంటే యిలాగుండాలి...లీలా...

లీల: (ప్రవేశం) ఏరా అన్నయ్యా, పిలిచావెందుకు?

రాం: షావుకారు వెంకన్నగారికి రాణీగారు కాబోతున్నారు, యిక 'అమ్మగారూ' అని పిలవాలా లీలా?

లీల: అదేమిటన్నయ్యా నువ్వుకూడా అలాగంటావ్? ఆ మూడో పెళ్లి ముసలాడిని నేనెలా పెళ్ళాడతాననుకున్నావ్!

రామం: మూడోపెళ్ళయినా వెంకన్న బావ ముసలాడు కాలేదులే! నలభయ్యేళ్ళూ ఇంకా పూర్తి కాలేదనుకుంటాను. మంచి పుష్టిగా వుంటాడు. ఆయనకేం - మహారాజు. కావలసినంత ఆస్తి. బంగారంతో నాలుక గీసిపారేసినా తరగని ఆస్తి, పెద్దమేడ, కారు, మూడుగుర్రాలు, ఎటుచూచినా డబ్బు మూలుగుతూంటుంది. అంతకంటె కావలసిందేమిటి లీలా!

లీల: చదువుకున్న విజ్ఞానవంతుడివి నువ్వు కూడా అలాగంటే నేనేం చెయ్యను? కలకాలం బ్రతకవలసిన దాంపత్యం యీడూజోడూగా వుం

---

* ఆనందవాణి

# ఆనందవాణి

12, తంబుచెట్టి వీధి, మదరాసు-1

★

[ప్రచురణ: ప్రతి ఆదివారం]

సాలుచందా .... రు. 14/-
అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ అరసంవత్సరముకంటె తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు.

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం.

## చందాదారులు

మాతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరిపేటప్పుడు వారి చందాదారు నంబరు తప్పక తెలపవలెను. లేకుంటే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు "మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబుశెట్టివీధి, జి.టి. మద్రాసు" అనివార్యాయ వలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు.


డాలిగాని; ఆ సిపాయులు ప్రధానమా అన్నయ్యా! నేనా ముసలితో ఏం సుఖపడతాను చెప్పు!

రామం: అదే వెర్రితనం! ఈడూజోడూ కావాలని ఎర్రగా, బుర్రగా వున్నవాణ్ణి పెళ్ళి చేసుకుంటేమాత్రం వాడు దుష్టుడు కాకూడదా లీలా? ఆస్తి లేని యువకుని పెళ్ళాడితేమాత్రం; మొదట ఆనందంగావున్నా; తదుపరి అష్టకష్టాలతో మీ జీవితాలు దుర్భరమవవా లీలా?! అదీగాక; మూడో పెళ్ళి దంపతులుమాత్రం ఎంత సుఖపడడంలేదు? చదువుకున్న నిన్ను; వయసు మీరినదనియైనా సంకోచించక; నిన్నే కోరి పెళ్ళి చేసుకునే వరుడు కాస్త ముదురువాడయినా; నీకెంత స్వేచ్ఛనిచ్చి, నీ యిష్టానుగుణంగా నడుచుకుంటాడో ఆలోచించుకో...అసలు ఏవో ఆదర్శాలను వెర్రిసిద్ధాంతాలతో కొట్టుకోవడమేగాని, ఆధునిక దంపతులెందరు ఆదర్శవంతంగా బ్రదుకలేక; పలుకష్ట, కల్లోలాల పాలవుతున్నారో చూడు చెల్లెలా!...నాన్నగారి సంగతి నీకు తెలుసు. ఆయన యీ సంబంధం ఖాయంచేసే శారు. ఇక దానికి తిరుగుండదు. కాదని నువ్వు ఎదురు తిరిగినా లాభముండదు. ఇంకా నీవేదైనా సాహసకార్యం చేస్తే మా కందరికీ పదుగురలో అవమానం. నిన్నుకూడా పతితగా చూస్తుందీ సంఘం...కనుక అన్నీ ఆలోచించుకో. మర్యాదగా నాన్నగారి కనుగుణంగా నడుచుకో. లేకపోతే నీ దారి ఏమైపోయి అంత మవుతుందో ఆలోచించుకో.

లీల: నువు చెప్పిన వన్నీ నిజంగా నే కన్పిస్తూందన్నయ్యా! ఒక్క వయసులో తప్ప ఏలోపమూ లేని దర్జా అయిన యీ సంబంధమే మంచి దనుకుంటున్నా నిప్పుడు. నువ్వు చెప్పినట్లు-ఆదర్శం కోసం ఏ మామూలు స్థితి గల యువకుణ్ణో పెళ్ళాడి జీవితమంతా లేమిలో గడిపినందువల్ల మనకొచ్చే ఘనత యేమేమిడిశింది?...సరే...మీ అందరి యిష్ట ప్రకారమే కానీయండన్నా!!

రామం: అలాగేనండి రాణీసాహెబా గారు!! ...ఎలాగయినా పూర్ణ విజ్ఞానవంతురాలవు నీవు లీలా!!!...

"అహాహాహా...ఆహాహాహా
ఆనందమాయెనహా...ఈ వేళా"

---